అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
శుక్రవారం 24 నవంబర్ 2023 పేజీలు : 04

# ఇక్బాల్‌వి బుద్దిలేని వ్యాఖ్యలు

- నేను జగనన్న వీరాభిమానిని - పెద్దాయన బంటుని
- బహిరంగచర్చకు రావాలని బాబురెడ్డి సవాల్


మీడియాతో మాట్లాడుతున్న వైసిపి నేత బాబురెడ్డి

**హిందూపురం, నవంబర్ 23 ప్రభాతవార్త**

ఎంఎల్‌సి మహమ్మద్‌ఇక్బాల్ బుధవారం హిందూపురం పర్యటనలో స్థానిక పార్టీ ఇన్‌చార్జ్‌పై, బాబురెడ్డిపై, ఇక్కడ వైసిపి గెలవడం కష్టమని చేసిన వ్యాఖ్యలు మతిస్థిమితం లేకుండా ఆయన మాట్లాడారని వైసిపి ముఖ్యనేత బాబురెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం సాయంత్రం ఆ పార్టీ నియోజకవర్గం కార్యాలయంలో మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. బాబురెడ్డి మాట్లాడుతూ ఎంఎల్‌సి ఇక్బాల్ తనను వ్యక్తితంగా నిందించినందునే తాను ఇప్పుడు ప్రెస్‌మీట్ పెట్టాల్సి వచ్చిందన్నారు. హూఈజ్ బాబురెడ్డి అని ఆయన పలుమార్లు ప్రశ్నించారని ఇక్బాల్ ఐజిగా వున్నప్పుడే తాను పెనుకొండ వైసిపి సమన్వయకర్తగా పనిచేశానన్నారు. చల్లాపల్లికి చెందిన తాను పెనుకొండలో అప్పటి పార్టీ దారుణ పరిస్థితుల్లో సొంత ఖర్చుతో స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటామన్నారు. ముఖ్యంగా హిందూపురంలో దీపికమ్మను గెలుచుకుని రావాలని ముఖ్యమంత్రి జగనన్న, మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తనకు ఇక్కడ బాధ్యతలు ఇచ్చారన్నారు. తాను జగనన్న వీరాభిమానినని, మం త్రి పెద్దిరెడ్డి బంటునన్నారు. 2010లో కర్ణాటకలో కాంగ్రెస్ యువజన ప్రధాన కార్యదర్శిగా పనిచేశారని ఆ తరువాత జనగన్న కాంగ్రెస్ వీడడంతో తాను కూడా బయటకు వచ్చానన్నారు. ఐజిగా పనిచేసిన ఇక్బాల్ ఇంత చీప్‌గా వ్యక్తిగతంగా మాట్లాడడం ఏమిటని ప్రశ్నించారు. తాను బెదిరింపులకు పాల్పడుతున్నానని ఇక్బాల్ తాను చేసిన ఆరోపణలకు ఆధారాలు వుంటే చూపాలని సవాల్ చేశారు. నిస్వార్థంగా పార్టీ కోసం పని చేస్తున్న తనను హిందూపురంలో వైసిపి గెలవరాదని కొందరితో కలిసి ఆయన ఈ తరహా మాట్లాడడం శోచనీయమన్నారు. నాలుగున్నర ఏళ్లలో నీవు ఇక్కడ వుండి ఏమి సాధించావు..జిల్లా కేంద్రం తెచ్చావా..హిందూపురంకు కేటాయించిన మెడికల్ కళాశాలను నిలుపుకోలేక పోయావని విమర్శించారు. నీ హయాంలో వైసిపి నాయకుడు చౌలూరు రామకృష్ణారెడ్డి హత్య జరిగిందని అందులో ఎవరి ప్రమేయం వుందో అనే ఆరోపణలు వచ్చాయని అందరికి తెలుసన్నారు. నాపై ఎక్కడైనా కేసు వుంటే చూపాలన్నారు. బెంగుళూరు నుండి ఇక్కడికి వచ్చి రాజకీయాలు చేస్తున్నానని నాది కరా ్ణటక అని అంటున్నావు నీవు హైదరాబాద్‌లో వుంటున్నావు కదా నీవు తెలంగాణ వాడివా అంటూ నిలదీశారు. పార్టీకి ఊపిరి ఉన్నంత వరకు ఏ పదవి ఆశించకుండా జగనన్నను సిఎం చేయడమే తన లక్ష్యమన్నారు. నిన్న నీవు ఇక్కడికి వచ్చి ఏమి సాధించావు ప్రెస్‌మీట్ పెట్టి వైసిపిగెలవదు, టిడిపి గెలుస్తుంది అంటావా..నీకు బుద్దుండే మాట్లాడావా అని ప్రశ్నిస్తున్నానన్నారు. ఇక్బాల్ తన హయాంలో పార్టీ కీలక నాయకులైన హనుమంతరెడ్డిని కొట్టాడని కౌన్సిలర్ శివ, మైనార్టీ నేత డాక్టర్ బాష, హుమయూన్ తదితరులపై ఇక్బాల్ కేసులు పెట్టించాడని విమర్శించారు. మారుతిరెడ్డిని మున్సిపల్‌చైర్మన్‌ను చేస్తానని ఇంటికి తినే బియ్యం నుండి విమాన టికెట్ల వరకు ఖర్చు చేయించావు అదేవిధంగా వైస్‌చైర్మన్ బలరామిరెడ్డిని ఎన్నికల సమయంలో ఖర్చు పెట్టించి వదిలేశావన్నారు. మిర్చి సినిమా డైలాగ్ వాడుతూ ప్రేమను పంచితే ప్రేమను పొందుతామని నీవు నిన్న అన్నావని నిజంగా నీవు అదే ఇన్‌చార్జ్‌గా వున్నప్పుడు చేసి వుంటే 90 శాతం పార్టీ క్యాడర్ నీకు వ్యతిరేకంగా ఉద్యమించడంతో అధిష్టానం నిన్ను తీసేసిందని గుర్తు చేశారు. మున్సిపల్‌చైర్‌పర్సన్ పేరు చెబుతూ ఇక్బాల్ పుల్లలు పెట్టేందుకు ప్రయత్నిస్తున్నారని ఇన్‌చార్జ్ దీపికమ్మతో మున్సిపల్‌చైర్‌పర్సన్ కలిసి పనిచేస్తున్నారన్నారు. సెబ్ సిఐ లక్ష్మిదుర్గయ్య, సూర్యనారాయణలను బెదిరించి ఇక్కడి నుండి నీవు ని హయాంలో పంపించలేదా అని ప్రశ్నించారు. మీడియా మూలకంగా ఇక్బాల్‌కు సవాల్ చేస్తున్నాను ఆరోపణలపై బహిరంగ చర్చకు రావాలని డేట్, టైం ఫిక్స్ చేయాలని ఘాటుగా విమర్శించారు. తరువాత చిలమత్తూరు పదవి మార్పు అంశం పార్టీ పెద్దల పరిధిలోనిదన్నారు. ఈ సమావేశంలో పార్టీ ఇన్‌చార్జ్ భర్త వేణురెడ్డి, మున్సిపల్‌వైస్‌చైర్మన్ బలరామిరెడ్డి, హిందూపురం టౌన్, మండలాల కన్వీనర్లు రాము, సాదిక్, నరేష్, ప్రభాకర్‌రెడ్డి, పలువురు కౌన్సిలర్లు, ముస్లిం మైనార్టీ నాయకులు, రాష్ట్ర డైరెక్టర్లు పాల్గొన్నారు.

# వైభవోపేతంగా సత్యసాయి జయంతి

- వార్షిక నివేదికను విడుదల చేసిన ట్రస్ట్ సభ్యులు



మాట్లాడుతున్న నాగనంద, నిమిష్‌పాండ్య


వార్షిక నివేదికను ఆవిష్కరిస్తున్న ట్రస్ట్ సభ్యులు

**పుట్టపర్తిరూరల్, నవంబర్ 23, ప్రభాతవార్త**

సర్వమతాలకు నిలయమైన పుట్టపర్తి ప్రశాంతి నిలయంలోని సాయికుల్వంత్ సభా మండపంలో శ్రీసత్యసాయి బాబా 98వ జయంతి వేడుక మహోత్సవాలు వైభవోపేతంగా జరిగాయి.ఉదయం 08:00 గంటలకు వేదపఠనంతో కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. అనంతరం శ్రీసత్యసాయి సంగీత కళాశాల విద్యార్థులు నిర్వహించిన కేరళ సా ంప్రదాయ వాయిద్యాలు, ప్రైమరీ పాఠశాల విద్యార్థులు నిర్వహించిన సంగీత బ్రాస్‌బాండ్ వాయిద్యాలు, అనంతపురం మహిళా కళాశాల విద్యార్థులు నిర్వహించిన భజంత్రి వాయిద్యాలతో ప్రశాంతి నిలయం మారుమ్రోగిపోయింది. ఈ వాయిద్యాలన్నీ కూడా సత్యసాయి బాబాకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసే విధంగా వాయించబడ్డాయి. అనంతరం ప్రశాంతి భజన బృందం సభ్యులు గురువందనం పేరుతో ఆలపించిన భక్తిగీతాలు భక్తులను భక్తిపారవశ్యంలో పర్వశింపజేశాయి. ఈ సందర్భంగా శ్రీసత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ సభ్యులు నాగానంద మాట్లాడుతూ, 2022-23 సంవత్సరానికి గాను శ్రీసత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ వార్షి క నివేదిక ప్రకటిస్తూ ట్రస్ట్‌కు రూ.221 కోట్లు అందాయని, వాటిలో 30 కోట్లతో రీప్లేస్‌మెంట్ బిల్డింగ్, నూతన నిర్మాణాలు, ల్యాబ్‌లు, తదితర వాటికి వినియోగించినట్లు తెలియజేశారు. వచ్చిన నిధులలో అత్యధికంగా రూ.161 కోట్లు వైద్యసేవల కొరకు వినియోగించినట్లు తెలియజేశారు. పరిపాలన విభాగానికి చిన్న ప్రాజెక్టులకు రూ.20 కోట్లు ఖర్చు చేసినట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో కలసి 26 జిల్లాల్లోని 44,392 పాఠశాలల్లో విద్యార్థులకు రాగిజావ మరియు చిక్కీలను అందజేస్తున్నామన్నారు. సత్యసాయి



మీడియా సెంటర్ ద్వారా ప్రపంచ నలుమూలల నుండి సత్యసాయిని చేరుకోవడానికి యూట్యూబ్‌లలో 5.5 కోట్ల మంది, ఫేస్‌బుక్ ద్వారా 4 కోట్ల మంది, మరియు వెబ్‌సైట్లలో 4.1 కోట్ల మంది నిత్యం వీక్షిస్తున్నారన్నారు. ఇలాంటి బృహత్తర కార్యక్రమాలు చేపడుతున్న శ్రీసత్యసాయి సెంట్రల్ ట్రస్ట్‌లో తాను ఒక సాధనంగా ఉపయోగపడుతున్నందుకు తన అదృష్టంగా భావిస్తున్నానని, ఈ అవకాశం కల్పించిన సత్యసాయికి ఆజాన్మాంతం రుణపడి ఉంటానని తెలిపారు. అనంతరం శ్రీసత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ సభ్యుల

మిగతా 2 లో...

# నవ దంపతులు ఆత్మహత్య

- గంగినేపల్లిలో విషాధం - పెద్దలు ఒప్పుకోకపోవడమే కారణమా..?


ఆత్మహత్య చేసుకున్న నవ దంపతులు (ఫైల్‌ఫోటో)

**అనంతపురం, నవంబర్ 23 ప్రభాతవార్త బ్యూరో**

శ్రీ సత్యసాయి జిల్లా రామగిరి మండలం గంగినేపల్లిలో గురువారం విషాధం చోటు చేసుకుంది. యువ దంపతులు ఆత్మహత్య చేసుకోవడంతో ఆ గ్రామంలో విషాద ఛాయలు నెలకొన్నాయి. ఇరు కుటుంబాల పెద్దలు ఒప్పుకోకపోవడమే కారణమా..? ఇతర కారణాలు వల్లనా అన్నది అంతు పట్టడం లేదు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. వివరాల్లోకి వెళితే.. రామగిరి మండలం గంగంపల్లిలో ప్రేమించి పెళ్లి చేసుకున్న రెండు నెలల్లోనే తోటలో నవ దంపతులు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నారు. గంగవంపల్లి గ్రామానికి చెందిన దాదాపు (30) అనే యువకుడు జోత్స్న (26) అనే యువతి గత కొంత కాలంగా ప్రేమించుకుంటున్నారు. పెద్దలు ఒప్పుకోకపోవడంతో రెండు నెలల క్రితం ఇంట్లో నుంచి పారిపోయి ప్రేమ వివాహం చేసుకున్నారు. గ్రామ పెద్దల సమక్షంలో ఇరువురి కుటుంబ సభ్యులు ఒప్పించి దాదా ఇంట్లోనే కాపురం ఉంటున్నారు. ఇంతలోనే ఏం జరిగిందో తెలియదు ఇద్దరూ కలిసి తోటకు వెళ్లొస్తామని అక్కడికి వెళ్లి ఒక చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న నవ దంపతులు. వెళ్లిన వారు ఎంతసేపటికి ఇంటికి రాకపోయేసరికి కుటుంబ సభ్యులు వెళ్లి చూడగా అంతలోనే ఇద్దరు చెట్టుకు వేలాడుతుండడం చూసి గ్రామస్తులకు తెలిపారు. నవ వధువుల ఆత్మహత్యచూసి గ్రామంలో విషాధఛాయలు నెలకొన్నాయి. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాలను పోస్టుమార్టం నిమిత ం ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.

# ధర్మవరం ప్రజల దళపతిగా శ్రీరామ్ ఉంటారు

- ధర్మం వైపు ఎలా నిలబడ్డారో.. ధర్మవరం కోసం కూడా నిలబడుతారు
- నిడిగల్లులో అట్టహాసంగా మొక్కల పంపిణీ ముగింపు కార్యక్రమం
- యర్రాయపల్లి నుంచి నిడిగల్లు వరకు బైక్ ర్యాలీ
- ముఖ్య అతిథిగా ఎంపి రామ్మోహన్‌నాయుడు, ఇతర ప్రముఖులు
- మార్పు దిశగా శ్రీరామ్ అడుగులు వేశారంటూ వక్తలు కితాబు


ఎంపి రామ్మోహన్‌చౌదరిని సత్కరిస్తున్న దృశ్యం


బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం


మాట్లాడుతున్న పరిటాల శ్రీరామ్, సభకు హాజరైన టిడిపి నేతలు

**తాడిమర్రి, నవంబర్ 23 ప్రభాతవార్త**

చిన్న వయస్సులోనే ఎంతో గొప్పగా ఆలోచిస్తూ ప్రజల్లో మార్పు కోసం యువ నాయకుడు పరిటాల శ్రీరామ్ ప్రయత్నిస్తున్నారని, ధర్మవరానికి అండగా నిలబడతారని ఎంపి రామ్మోహన్‌నాయుడు, మాజీ మంత్రులు కాలవ శ్రీనివాసులు, పరిటాల సునీత, మాజీ ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ వెల్లడించారు. ఫ్యాక్షన్‌కు వ్యతిరేకంగా గ్రామాల్లో వర్గ కక్షలతో చెట్లు నరికే విష సంస్కృతి నిర్మూలనకు శ్రీరామ్ చేపట్టిన మొక్కలు పంపిణీ కార్యక్రమం ముగిసింది. శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరం నియోజకవర్గం తాడిమర్రి మ ండలంలో సుమారు 10 వేల మొక్కలు పంపిణీ చేసిన నిడిగల్లు గ్రామంలో ముగింపు కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రీకాకుళం ఎంపి రామ్మోహన్‌నాయుడు, మాజీ మంత్రి పరిటాల సునీత, కాలవ శ్రీనివాసులు, మాజీ ఎమ్మెల్యే కందికుంట ప్రసాద్‌తోపాటు ఇతర ముఖ్య నాయకులు హాజరయ్యారు. ముందుగా యర్రాపల్లి గ్రామం నుంచి బత్తలపల్లి, మాల్యవంతం మీదుగా నిడిగల్లు గ్రామం వరకు భారీ ద్విచక్ర వాహన ర్యాలీ నిర్వహించారు. పరిటాల శ్రీరామ్‌తోపాటు ఎంపి రామ్మోహన్‌నాయుడు ఈ ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం నిడిగల్లులో జరిగిన బహిరంగ సబలో టిడిపి యువ నాయకుడు పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ.. ధర్మవరం నియోజకవర్గానికి ఇన్‌చార్జ్‌గా వచ్చిన సమయంలో తాడిమర్రి మండలంలో చెట్లు నరికిన సంఘటనలు తనను ఆందోళనకు గురి చేశాయన్నారు. దివంగత నేత పరిటాల రవీంద్ర తిరుగుబాటు మాత్రం చేయలేదని, మార్పు దిశగా ఆలోచించారని, అదే స్ఫూర్తితో తాను మండలంలో 10వేల మొక్కలు పంపిణీ చేపట్టినట్లు తెలిపారు. తన తండ్రి రక్తాన్ని మాత్రమే పంచుకోలేదని, ఆశయాల్ని కూడా పంచుకుంటున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమం చేపట్టిన వారం రోజుల్లోనే పూర్తి చేసేందుకు నియోజకవర్గంలో అనేక మంది సహకరించారని గుర్తు చేసుకున్నారు. మీరు ఒక చెట్టు నరికితే 10 చెట్లు పెంచుతామని, 10 నరికితే వంద, వంద నరికితే వెయ్యి, వెయ్యి నరికితే 10వేలు, 10వేలు నరికితే లక్ష మొక్కలు పెంచేందుకు సిద్దంగా ఉన్నారన్నారు. ఇది ఎన్నికల కోసం, రాజకీయాల కోసం చేసిన కార్యక్రమం కాదని స్పష్టం చేశారు.

**ధర్మవరం వైపు ఉన్న శ్రీరామ్.. ధర్మవరం కోసం కూడా నిలబడుతారు.. ఎంపి రామ్మోహన్‌నాయుడు :**

రెండు తెలుగు రాష్ట్రాల్లో పరిటాల రవి అంటే ఒక బ్రాండ్ అని.. ధైర్యానికి చిరునామా ఆయన ఉంటారని ఎంపి రామ్మోహన్‌నాయుడు అన్నారు. తనతో మాదిరే పరిటాల శ్రీరామ్ కూడా చిన్నపుపడు తండ్రులను కోల్పోయామన్నారు. ఆ రో జుల్లో తమకు ఏమి తెలియదని, కనీసం తండ్రి ప్రేమను సరిగా చూడలేకపోయామన్నారు. తమ తండ్రుల స్థాయిలో కాకపోయినా, వారికి తగ్గకుండా నేను, శ్రీరామ్ పని చేస్తున్నామన్నారు. శ్రీకాకుళం జిల్లా లాంటి శాంతియుత ప్రాంతంలో కూడా ఫ్యాక్షన్ కక్షలు వచ్చేలా జగన్ నాయకత్వంలో నేతలు పని చేస్తున్నారని విమర్శించారు. తమ ప్రాంతంలో కూడా ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడానికి శ్రీరామ్‌ప్రేరణ కలిగించారన్నారు. సహజంగా తమ వర్గీయులకు నష్టం క లిగించే చెట్టు నరికితే మేము కూడా ప్రతి చర్యలకు పాల్పడాలన్న ఆవేశం వస్తుందని, కానీ శ్రీరామ్ మాత్రం వివేకంతో ఆలోచించారన్నారు. శ్రీరామ్ ఇప్పుడు ధర్మం కోసం ఎలా నిలబడ్డారో.. ధర్మవరం కోసం కూడా అలానే నిలబడతారని,

మిగతా 2 లో...

# వైఎస్ఆర్ కళ్యాణమస్తు, వైఎస్ఆర్ షాదీతోఫా లబ్దిదారుల బ్యాంకు ఖాతాలకు రూ.3.86 కోట్ల లబ్ది



కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి, జెడ్‌పిచైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, చెక్కు అందచేస్తున్న జిల్లా కలెక్టర్

**అనంతపురం కలెక్టరేట్, నవంబర్ 23 ప్రభాతవార్త**

తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుండి గురువారం వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించి వైఎస్ఆర్ కళ్యాణమస్తు, వైఎస్ఆర్ షాదీతోఫా కింద జూలై, సెప్టెంబర్-23 త్రైమాషికంలో వివాహం చేసుకున్న అర్హులైన లబ్దిదారులకు ఆర్థిక సహాయాన్ని బటన్ నొక్కి నేరుగా వధువుల తల్లుల ఖాతాల్లోకి జమ చేసే కార్యక్రమంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాల్గొన్నారు. అనంతపురం కలెక్టరేట్‌లోని విసి హాల్ నుండి ఈ కార్య క్రమంలో జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, రాష్ట్ర నాటక అకాడమీ చైర్‌పర్సన్ ప్రమీల, నగరపాలక సంస్థ మేయర్ వసీం, ఆర్టీజి జోనల్ చైర్మన్ మంజుల, నగరపాలక సంస్థ డిప్యూటి మేయర్ వాసంతి సాహిత్య, ఎడిసిసి బ్యాంకు చైర్‌పర్సన్ లిఖిత, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ ఉమాదేవి, జిల్లా వక్ఫ్‌బోర్డు

మిగతా 2 లో...

# వైభవంగా స్వర్ణ రథోత్సవం


స్వర్ణరథాన్ని లాగుతున్న కలెక్టర్ అరుణ్‌బాబు

స్వర్ణ రథాన్ని ప్రారంభిస్తున్న ఆర్‌జె.రత్నాకర్


**పుట్టపర్తి రూరల్, నవంబర్ 23 ప్రభాతవార్త**

సత్యసాయిబాబా 98వ జయంతి వేడుకల సందర్భంగా ప్రశాంతి నిలయంలో స్వర్ణరథోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. గురువారం సాయంత్రం 5 గంటల నుంచి 6గంటల వరకు ప్రశాంతి నిలయంలో రథోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్వర్ణరథంపై సత్యసాయి బాబా చిత్రపటాన్ని ఏర్పాటు చేసి సాయి కుల్వంత్ మందిరం, యజుర్వేద మందిరంతోపాటు పుర వీధులలో ఊరేగిస్తుండగా సాయి విద్యార్థులు వేధపఠనంతో భక్తి గీతాలో ముందుకు సాగారు. గతంలో సత్యసాయి స్వర్ణరథంలో పయణించేవారు. ప్రస్తుతం ఆ ఆనవాయితీని ట్రస్టు సభ్యులు కొనసాగిస్తున్నారు. స్వర్ణరథాన్ని చూడటానికి ప్రజలు భక్తులు వీధులలో బారులు తీరారు. స్వర్ణరథాన్ని ప్రశాంతి నిలయంలోని సభా ప్రాంగణానికి తీసుకొని వచ్చారు. ఈ స్వర్ణ రథోత్సవ వేడుకల్లో సత్యసాయి సెంట్రల్ ట్రస్టు సభ్యులు, మేనేజింగ్ ట్రస్టీ రత్నాకర్, చక్రవర్తి, నాగానంద, పుట్టపర్తి ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి, కలెక్టర్ అరుణ్‌బాబు, ఎస్పీ మాధవరెడ్డి, జాయింట్ కలెక్టర్ చేతన్, ఆర్డిఓ భాగ్యరేఖ, సాయిభక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

04ATP22_04ATP22.qxd 23-11-2023 PM 11:36 Page 1



# అన్ని వర్గాలకు సంక్షేమాన్ని అందిస్తున్న ఘనత సీఎం జగన్‌దే

## గత టిడిపి పాలనకు, ప్రస్తుత వైసీపీ పాలనకు తేడాను గమనించండి - అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి

అనంతపురం సిటీ, నవంబర్ 23 ప్రభాతవార్త

రాష్ట్రంలో అన్ని వర్గాల సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా పరిపాలన కొనసాగిస్తున్న ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి మాత్రమే దక్కుతోందని అనంతపురం అర్బన్ ఎ మ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి పేర్కొ న్నారు. నగరంలోని 16వ డివిజన్ పరిధిలోని 26వ సచివాలయంలో వై ఏపి నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై పార్టీ జెండాను ఆవిష్కరించి, అనంతరం సచివాలయ పరిధిలో ప్రజలకు చేకూరిన ఆర్థిక లబ్దిని వివరించే పోస్టర్‌ఞు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మ ఆట్లాడుతూ.. గత టిడిపి పాలనలో కేవలం జన్మభూమి కమిటీలు చెప్పిన వారికి మాత్రమే సంక్షేమ పథకాలు అందేవన్నారు. నేడు అందుకు భిన్నంగా వైసీపీ పాలనలో కులాలు, మతాలు, పార్టీలు చూడకుండా అర్హత ప్రామాణికంగా సంక్షేమ పథకాలను అందిస్తున్నారన్నారు. గత టిడిపి పాలనకు ప్రస్తుత వైసీపీ పాలనకు ఉన్న తేడాను గమనించాలని ప్రజలకు సూచించారు. కేవలం సంక్షేమమే కాకుండా అభివృద్ధి కూడా పెద్ద పీట వేస్తున్నారని అందులో భాగంగానే, గతంలో ఎన్నడూ లేని రీతిలో అర్బన్ నికయోజకవర్గ పరిధిలో రూ.800 కోట్లతో అభివృ ద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. ఒక్క రహమత్ నగర్ ప్రాంతంలో రూ.17.64 లక్షల లబ్ది ప్రజలకు చేకూరిందని వివరించారు. మరోమారు రాష్ట్రంలో ప్రజలకు మేలు జరగాలంటే ముఖ్య మంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రావా లన్నారు. ఈ సందర్భంగా గృహ సారథులకు ఇంటి ంటికీ సంక్షేమాన్ని వివరించే కిట్లను పం పిణీ చేశారు. కార్యక్రమంలో మేయర్ వసీం, డిప్యూటీ మేయ ర్ వాసంతి సాహిత్య, నగరాధ్యక్షులు చింతా సోమశేఖర్‌రెడ్డి, జెసిఎస్ కన్వీనర్ వీరా రామకృష్ణరెడ్డి, క్లస్టర్ కన్వీనర్ మధుసూధన్‌గౌడ్, కార్పొరేటర్లు హసీనా, ముం తాజ్‌బేగం, సైఫుల్లా బేగ్, లీలావతి, ఇషాక్, కోఆప్షన్ సభ్యురాలు మస్కా, కన్వీనర్ సురేష్, సచివాలయ కన్వీనర్లు, వైసీపీ నేతలు పాల్గొన్నారు.



ప్రచార కిట్లను అందజేస్తున్న ఎమ్మెల్యే అనంత

# ఎమ్మెల్యే సిద్దారెడ్డికి కందికుంట సెల్ఫీ ఛాలెంజ్

## - టిడ్కో ఇళ్లు లబ్దిదారులకు అందజేయడంలో నిర్లక్ష్యం - నియోజకవర్గ వ్యాప్తంగా చేసిన అభివృద్దిని వివరిస్తాం.. - అభివృద్ధి ముసుగులో మీరు చేసిన అవినీతిని తెలియజేస్తాం - పదవుల్లో ఉన్నవారు మరింత బాధ్యతగా మెలగాలి

కదిరి, నవంబర్ 23 ప్రభాతవార్త

పట్టణ సమీపంలోని గట్ల వద్ద గత ప్రభుత్వ హయాంలో నిర్మించిన టిడ్కో గృహాల వద్ద గురువారం ఎమ్మెల్యే డా.పివి.సిద్దారెడ్డికి టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ సెల్ఫీ ఛాలెంజ్ విసిరారు. టిడిపి నాయకులు, కార్యకర్తలతో కలిసి టిడ్కో గృహాలను పరిశీలించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా మారినటువంటి పరిస్థితులకు అనుగుణంగా అత్యున్నతమైనటు వంటి జీవన ప్రమాణాలను గడపాలన్న ఆలోచనతోనే నివాసయోగ్యమైన గృహాలు అత్యధిక షేర్‌వాల్ టెక్నాలజీని వాడుతూ నిర్మించిన టిడ్కో హౌసింగ్‌లు 1104 నిర్మించామని, దాదాపు 2వేల గృహాలు మంజూరు అయ్యాయని, మొదటిగా పూర్తి అయ్యే నాటికి ప్రభుత్వం మారితే మీకండ్లు పూడిపోయాయా, లబ్దిదారులకు ఎందుకు అందజే యకుండా పోతున్నారో.. సమాధానం చెప్పాల్సి న అవసరం ఎంతైనా అవసరం ఉందని డిమాండ్ చేశారు. తెలుగుదేశం ప్రభుత్వ హాయంలో నియోజకవర్గ నిరుపేదలను గుర్తించి నిర్మించినటువంటి ఇండ్లను ప్రభుత్వం నిధులు ఖర్చు చేసి నిర్మించిందని ఈ విషయం ప్రజా ప్రతినిధి గుర్తించుకుంటే మంచిదని హితవు పలికారు. వచ్చే రోజుల్లో నియోజకవర్గ వ్యాప్తంగా తాము చేసిన అభివృద్దిని చూపిస్తామని, అదే విధంగా మీరు చేసినటువంటి అభివృద్ధి ముసుగులో చేసిన దోపిడిని అంతే స్థాయిలో ప్రజలకు తెలియజేస్తామని ఇది మా బాధ్యత అన్నారు. మాట్లాడ టం వేరు.. ఎదుటు వ్యక్తిని నింధి ంచడం వేరని, పదవుల్లో ఉన్న వారు మరింత బాధ్యతగా మె లగాల్సి న అవసరం ఎంతైనా ఉంటుందన్నారు. అడ్డగోలుగా మాట్లాడుతూ.. పదేపదే అపద్దాలు చెప్పడం ప్రజలను మోసం చేయడమే నని ఈ సందర్భంగా ఆయన తెలియ ఎజేశారు. నియోజకవర్గ వ్యాప్తం గా గ్రామీణ ప్రాంతాల్లో నిర్మిస్తు న్న రోడ్లు, గత తెలు గుదేశం ప్రభుత్వం హయాంలో మంజూరు అయిన నిధులతోనే దౌర్జన్యంగా బెదిరిస్తూ పనులు చేసుకుంటున్నారని ఆరోపించారు. కొత్త ప్రాజెక్టు కింద మేము చేసిన కార్యక్రమాలే తెలుపుతా మని, ఎవరినీ విమర్శించాల్సి న అవసరం ఉండదని స్థానిక ఎమ్మె ల్యే ప్రజా మోదం కోల్పోయాడని వచ్చే రోజుల్లో ఆయన భవిష్యత్తు ఆగ మ్యగోచం ేమేనని విమర్శించారు. ఈ కార్యక్రమంలో కౌన్సి లర్ ఆల్ఫా ము స్తఫా, పట్టణ అధ్యక్షులు డైమండ్ ఇర్ఫాన్, తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



సెల్ఫీ ఛాలెంజ్ చేస్తున్న ఎమ్మెల్యే సిద్దారెడ్డికి కందికుంట

# కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దుతున్న ప్రభుత్వం

## - జిల్లా సమగ్రశిక్ష అడిషనల్ ప్రాజెక్టు డైరెక్టర్ వరప్రసాద్‌రావు - భవితా కేంద్రల ఆకస్మిక తనిఖీ

పామిడి, నవంబర్ 23 ప్రభాతవార్త

నాడు-నేడు పథకం ద్వార ప్రభుత్వ పాఠశాలలను కార్పోరేట్ పాఠశాలలకు దీటుగా తీర్చిదిద్దుతున్న ప్రభుత్వం విద్యాభ్యున్నతికి పాటుపడుతూనే వి ద్యార్థుల సంక్షేమానికి అనేక పథకాలను అమలు చేస్తోందని జిల్లా సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్టు డైరెక్టర్ వరప్రసాద్‌రావు పేర్కొన్నారు. పట్టణంలోని భవితా కేంద్రాన్ని గురు వారం ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా సమగ్రశిక్ష అడిషనల్ ప్రాజెక్టు డైరెక్టర్ వరప్రసాద్‌రావు విద్యార్థులకు బోదానా విధానం, సౌకర్యాలపై ఆరా తీశారు. కస్తూర్బా పాఠశాలలో విద్యార్థుల నోటుపుస్తకాలను ఉపా ధ్యాయ సిబ్బంది కరెక్షన్ చేస్తున్నారా.. లేదా.. అంటూ పరిశీలించి న ఆయన పాఠశాల వంటశాల, స్టోర్‌రూంను పరిశీలించారు. విద్యార్థుల కు ఐఎఫ్‌పిల ద్వార విద్యాభోదన జరుగుతున్నదని తెలియజేస్తూ ప్రతి పాంశాలలో ఉన్నటువంటి స్మార్ట్ టివి, ఐఎఫ్‌పిలను వినియోగించి విద్యా ర్థులకు అర్థమయ్యేలా విద్యను బోధించాలని ఉపాధ్యాయ సిబ్బందిని ఆదేశిం చారు. పట్టణంలోని చైతన్యకాలనీ ఎంపిపిఎస్, దళితవాడ ఎంపిపి ఎస్, కస్తూర్బా పాఠశాలలో జరుగు తున్న నాడు- నేడు పనులను పరిశీలించారు. నాడు-నేడు పథకాన్ని ప్రభుత్వం ప్రాతి ష్టాత్మకంగా అమలు చేస్తోందని తద్వార పాఠశాలల రూపురేఖలు, మారటం విద్యార్థుల సంక్షేమానికి అనేక పథకాలు అమలు అవుతున్నాయని అందువల్ల ప్రధానోపాధ్యాయులు ప్రత్యే కశ్రద్ద వహించి నాడు-నేడు పనులను నాణ్యతతో సకాలంలో పూర్తి చేయటానికి కృషి చేయాలని జిల్లా సమగ్రశిక్ష అడిషనల్ ప్రాజెక్టు డైరెక్టర్ వరప్ర సాద్‌రావు సూచించారు. ఈకార్యక్రమంలో ఎంఈఓ జయానాయక్, ఎంఈఓ -2 సత్యనారాయణ, ఆయాపాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



విద్యాభోదన, సౌకర్యాలపై విద్యార్థినీల వద్ద ఆరా తీస్తున్న దృశ్యం



ఐఎఫ్‌పిల ద్వార విద్యాభోదనపై విద్యార్థినీలను అడుగుతున్న దృశ్యం

# సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించండి - ఎమ్మెల్యే సిద్దారెడ్డి

నంబులపూలకుంట, నవంబర్ 23, ప్రభాతవార్త:

ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని మండల పరిధిలోని వెలిచెలమల గ్రామ సచివా లయంలో పరిధిలో గురువారం నిర్వహించడం జరిగింది. ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమానికి కదిరి ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్దారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ జగన్‌మో హన్‌రెడ్డి ముఖ్య మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తరువాత ఇచ్చిన ప్రతి హామీని తూచాతప్పకుండా అమలుపరుస్తూ తాను చెప్పిన హామీలేకాకుండా చెప్పనిహామీలను కూడా అమలుపరిచిన ఏకైన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అని పేర్కొన్నారు. ప్రవేశపెట్టిన ప్రతి సంక్షేమ కార్యక్రమాలను ఈ కార్యక్రమం ద్వారా ఇంటింటిని సందర్శించి సంక్షేమ కార్యక్రమాల గురించి ప్రజలకు వివరి ంచాలని తెలియజేశారు. ప్రభుత్వం అందజేసిన కరపత్రాలను కుటుంబ సభ్యులకు అందజేయడమే కాకుండా వారి మద్దతును నమో దు చేసుకోవాలన్నారు. చంద్రబాబునాయు డు పాలనకు మరియు జగన్‌మోహన్‌రెడ్డి పాలనకు గల వత్యాసాన్ని ప్రజల ముందుకు తీసుకెళ్ళాల న్నారు. ఈ కార్యక్రమానికి ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేసి కార్యక్రమంను విజయవం తం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ఈటు రాము, ఎంపిడిఓ ఆది నారాయణ, ఎంపిటీసి లు, సర్ప ంచ్ ఈశ్వర్‌నాయక్, మండల కన్వీనర్ కొత్త రంగారెడ్డి, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే పివి సిద్దారెడ్డి

# సామాజిక సాధికారబస్సుయాత్రను విజయవంతం చేద్దాం - ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

తాడిపత్రిఅర్బన్, నవంబర్ 23 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణంలోని వైఎస్‌ఆర్ సర్కిల్‌లో ఈ నెల 27వతేదీన జరగనున్న వైసిపి సామాజిక సాధికారబస్సు యాత్రను విజయవంతం చేయా లని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి వైసిపి నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా స్థానిక వైసిపి కార్యాలయంలో తాడిపత్రి పట్టణ వైసిపి నాయకులు, ప్రజాప్రతినిధులతో గురువారం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు తలపెట్టనున్న ఈ బస్సు యాత్రను విజయవంతం చేయాలన్నారు. రానున్న 2024 ఎన్నికల్లో వైసిపి గెలుపుకు ప్రతి నాయకుడు, కార్యకర్త కృషి చేయా లన్నారు. తిరిగి ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని గెలిపించుకోవాలని ఆయన వారికి సూచించారు. అనంతరం సామాజిక సాధికార బస్సు యాత్రకు సంబంధించి విధి విధానాలను ఎమ్మెల్యే కేతిరెడ్డి వారికి వివరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ వైసిపి నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యక ర్తలు పాల్గొన్నారు.



వైసిపి నాయకులు, కార్యకర్తలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి

# గృహప్రవేశానికి హాజరైన ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి

అమడగూరు, నవంబర్ 23 ప్రభాతవార్త

మండలంలోని పేరవాం డ్లప ల్లి గ్రామానికి చెందిన వైసిపి సీని యర్ నాయకులు ఎస్‌పాల్ నూ తనంగా నిర్మించిన గృహ ప్రవేశా నికి పుట్టపర్తి ఎమ్మెల్యే దు ద్దుకు ంట శ్రీధర్‌రెడ్డి ముఖ్య అతి థిగా హాజరై శ్రీసత్య నారాయణ స్వా మి పూజలో పాల్గొన్నారు. అనం తరం మండలంలోని గ్రామాల సమస్యలను ఆయా గ్రామాల నాయకులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ సూర్య నారాయణరెడ్డి, జెడ్‌పిటిసి కవిత శంకర్‌రెడ్డి, రాష్ట్ర వడ్డెర్ల కార్పోరేషన్ డైరె క్టర్ ఉమారాజు, సర్పంచులు సురేందర్‌రెడ్డి, సరస్వతీ శంకర్, ఎంపిటిసిలు పెద్దప్పయ్య, శ్రీరాములు, గ్రామ సచివాలయం కన్వీనర్లు హరినాథ్‌రెడ్డి, దొడ్డప్ప, వార్డు మెంబర్ నారాయణస్వామి, జెసిబి నరసింహారెడ్డి, డీలర్లు సుధాకర్‌రాజు, సీనియర్ నాయకులు మల్‌రెడ్డి, ఎటిఎం శీన, నాగరాజు, జికార్స్ బాబు, హోటల్ ఆంజనేయులు, మాజీ ఉపసర్పంచు నవీన్, తదితరులు పాల్గొన్నారు.



ఎస్‌పాల్ తండ్రి పేరమ్ శివప్పను పలకరిస్తున్న ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి

# ఇచ్చిన వాగ్ధానాలన్నీ నెరవేర్చిన ఏకైన సియం జగన్ - ఎమ్మెల్యే పివి సిద్దారెడ్డి

తనకల్లు, నవంబర్ 23, ప్రభాతవార్త:

మండల పరిధిలోని టి.సదుం గ్రామ సచివాలయం పరిధిలో ఆంధ్రప్ర దేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమంలో కదిరి ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్దారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చిన ఏకైన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అని గర్వంగా చెప్పుకోవచ్చున్నారు. ముఖ్యమంత్రిగా అధికారం చేపట్టిన తర్వాత గత 30 సం వత్సరాలలో ఎన్నడూ జరిగినటువంటి అభివృద్ధి కేవలం నాలుగు సంవత్సరాల కాలంలో చేసి చూపించారన్నారు. పొరుగు రాష్ట్రాలు ఆంధ్రప్ర దేశ్ రాష్ట్ర వైపు చూసే విధంగా రోల్ మోడల్ వ్యాప్తంగా జగనన్న తీర్చిదిద్దా రన్నారు. అనేక సంక్షేమ కార్యక్ర మాలతో అభివృద్ధి కార్యక్రమాలతో కనీవినీ ఎరుగని రీతిలో ఆంధ్రరాష్ట్రంను అభివృద్ధి పథంలో తీసుకెళ్తున్నారన్నారు. ఈ విషయాన్నీ కూడా కుటుంబాన్ని సందర్శించిన సమయంలో ఆ కుటుంబానికి తెలి యజేస్తూ జగన్‌ను మళ్ళీ మన రాష్ట్ర ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాలని, మనమ oదరం రాబోవు ఎన్నికల్లో ఓటు వేసి మంచి మెజార్టీతో గెలిపించుకోవాలని మన రాష్ట్ర సస్యశ్యామలంగా ఉంటుందని ఎమ్మెల్యే పివి సిద్దారెడ్డి తెలిపారు.



డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే పివి సిద్దారెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే పివి సిద్దారెడ్డి

# వైభవోపేతంగా సత్యసాయి జయంతి

( మొదటి పేజీ తరువాయి ) ట్రస్ట్ వార్షిక నివేదికను ఆవిష్కరించారు. తదనానంతరం సేవా సంస్థల ఆల్‌ఇండియా అధ్యక్షులు, గ్లోబల్ కౌన్సిల్ వైస్ ఛైర్మన్ నిమిష్‌పాండ్య మాట్లాడుతూ, భగవాన్ సత్యసాయి బాబా మానవాళికి అందిస్తున్న సేవలు ఎనలేనివని, సత్యసాయి గ్లోబల్ కౌన్సిల్ ద్వారా దేశంలోని అన్ని రాష్ట్రాలు సత్యసాయి సేవా సంస్థల యందు ఎక్కువ ఆసక్తి చూపుతున్నట్లు తెలిపారు. అమెరికా, ఆఫ్రికా, సౌత్‌ఆఫ్రికా, దేశాలలో వాటర్ ప్రాజెక్టులు, నారాయణసేవ, విద్య, వైద్యం, తదితర సేవలను యువత ద్వారా అందిస్తున్నామన్నారు. దేశంలోని సేవా సంస్థల ద్వారా అవసరమైన వారికి కృత్రిమ అవ యవాలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. వచ్చే సంవత్సరం జూన్ నెలలో ప్రశాంతినిల యంలో మొట్టమొదటి యూత్‌కాన్ఫరెన్స్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రపంచ నలుమూలల నుండి పెద్దసంఖ్యలో యువతీ యువకులు పాల్గొని సత్యసాయి ఆశీస్సు లు పొందాలని తెలియజేశారు. అనంతరం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన జన్మదిన కేక్‌ను ట్రస్ట్ సభ్యులు కట్ చేశారు. సాయికుల్వంత్ సభామందిరంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక తెరల ద్వారా బాబా ఉపన్యాసాలను భక్తులకు వినిపించారు. అనంతరం సాయి విద్యార్థులు భజనలు ఆలపించారు. సాయిబాబా దర్శనార్థం ప్రశాంతి నిలయం విచ్చేసిన భక్తులతో ప్రశాంతి నిలయం పురవీధులు కిటకిటలాడాయి. ఈ వేడుకల్లో ట్రస్ట్ సభ్యులతో పాటు పుట్టపర్తి ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, సాయి విద్యార్థులు, భక్తులు పాల్గొన్నారు.



జయంతి ఉత్సవాల్లోని పలు ముగ్ధమనోహర దృశ్యాలు

# ధర్మవరం ప్రజల దళపతిగా శ్రీరామ్ ఉంటారు

## ఆయన్ని ఎమ్మెల్యేగా గెలిపించుకోవాల్సిన బాధ్యత మీపై ఉందన్నారు

## శ్రీరామ్ చిన్నవాడైనా.. గొప్పగా ఆలోచించాడు.. మాజీ మంత్రి పరిటాల సునీత



మాట్లాడుతున్న శ్రీకాకుళం ఎంపి రామ్మోహన్ చౌదరి



రామ్మోహన్ చౌదరికి మేకపిల్లను బహుమకరిస్తున్న మాజీ మంత్రి కాలవ శ్రీ నివాసులు, పరిటాల శ్రీరామ్ తదితరులు

( మొదటి పేజీ తరువాయి ) పరిటాల శ్రీరామ్ వస్సులో చిన్నవాడైనా.. ఎంతో గొప్పగా ఆలోచించాడని మాజీ మంత్రి పరిటాల సునీత అన్నారు. ఒక రైతు ఎంతో కష్టపడి చెట్లు పెంచుకుంటాడని, అలాంటి చెట్టును నరికితే ఆ రైతు పడే బాధ అంతా ఇంతా కాదు అన్నారు. ఇప్పటికైనా ఇలాంటి విష సంస్కృతికి ముగింపు పలకాలని సునీత అన్నారు. మరోవైపు ఎర్రన్నాయుడుతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. రామ్మోహన్ నాయుడు రాష్ట్రం కోసం అనేక పోరాటాలు చేస్తున్నారని, పార్లమెంట్‌లో ఆయన పోరాటం ఎందరికో స్ఫూర్తినిస్తుందన్నారు. ధర్మవరం ప్రజలకు పరిటాల శ్రీరామ్ ఒక దళపతిగా ఉంటారని మాజీ మంత్రి కాలవ శ్రీనివా సులు అన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చాక.. ధర్మవరంలో అరాచకం రాజ్యమేలుతున్న సమయంలో ఇక్కడికి నాయకుడిగా పరిటాల శ్రీరామ్ మారు మాట్లాడకుండా ధర్మవరం వచ్చారని, ఆ రోజు నుంచి ఈ రోజు వరకు శ్రీరామ్ చేస్తున్న పోరాటం అనిర్వచనీయమన్నారు. ధర్మవరంలో అనువను వునా అరాచకాలు, సహజ వనరుల దోపిడి జరుగుతోందని దీనికి అడ్డుకట్ట పడాలంటే శ్రీరామ్ గెలవాల్సి ందేఅన్నారు.

**తాడిమర్రి సంస్కృతిని బాబాయ్, అబ్బాయి తీసుకొచ్చారు.. మాజీ ఎమ్మెల్యే కందికుంట ప్రసాద్ :**

ఎన్నికలు వచ్చాయంటే తాడిపత్రి ప్రాంతంలో బెదిరింపులు దౌర్జన్యాలు ఉండేవని, అప్పట్లో అక్కడున్న సంస్కృతిని బాబాయ్, అబ్బాయిలు ధర్మవరం తీసుకొచ్చారని మాజీ ఎమ్మెల్యే కందికుంట ప్రసాద్ ఆరోపించారు. ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి, వెంకటరామిరెడ్డిల నుద్దేశించి కందికుంట పరోక్ష వ్యాఖ్యలు చేశారు. పరిటాల శ్రీరామ్, రామ్మోహన్‌నాయుడు చదువుకున్న వారుగా, కొత్త తరహాలో ముందుకు వెళ్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో తాడిమర్రి మండల పార్టీ కన్వీనర్ కూచి రాము, నిడిగల్లు సర్పంచు గోను గుంట్ల నాగభూషణం బిసి నాయకులు ముసుగు శ్రీనివాసులు, టిఎన్‌టియుసి జిల్లా ఉపాధ్యక్షులు ముంటిమడుగు హర్ష, నిడిగల్లు చంద్రశేఖర్, రామానాయుడు, కొనెదల రాజశేఖర్, కొనెదల సాయి, సాంబ, గణేష్, పెన్నదరి మాజీ సర్పంచు విశ్వనాథ్, చీరాల సునీల్ పార్టీలోని వందలాది కార్యకర్తలు, తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్‌ఆర్ కళ్యాణమస్తు, వైఎస్‌ఆర్ షాదీతోఫా లబ్దిదారుల బ్యాంకు ఖాతాలకు రూ.3.86 కోట్ల లబ్ది

( మొదటి పేజీ తరువాయి ) ప్రెసిడెంట్ రిజ్వాన్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి మాట్లాడుతూ జిల్లాలో వైఎస్‌ఆర్ కళ్యాణమస్తు, వైఎస్‌ఆర్ షాదీతోఫా కింద జూలై, సెప్టెంబర్-23 త్రైమాషికంలో వివాహం చేసుకున్న అర్హులైన 469 మంది లబ్దిదారులకు 3.86 కోట్ల లబ్ది కలగడం జరిగిందన్నారు. ఇందులో ఎస్‌సి కేటగిరి ఇంటర్ క్యాస్ట్ కింద ముగ్గురు మరియు 147 మంది లబ్దిదారులకు కోటి 47 లక్షల 60 వేల రూపాయల లబ్ది జరిగిందన్నారు. ఎస్‌టి కేటగిరి కింద 32 మంది లబ్దిదారులకు 32 లక్షల 60 వేల రూపాయలు జమ చేయడం జరిగిందన్నారు. అలాగే బిసి కేటగిరి ఇంటర్‌క్యాస్ట్ కింద 6 మందికి మరియు 223 మంది లబ్దిదారులకు 1.13 కోట్ల రూపాయలు జమ చేయడం జరిగిందన్నారు. మైనార్టీ కేటగిరి కింద ఇంటర్‌క్యాస్ట్ కింద 9 మందికి అలాగే 82 మంది లబ్దిదారులకు 83.80 లక్షల రూపాయల లబ్ది కలిగిందన్నారు. వికలాంగుల కేటగిరి కింద 6 మంది లబ్దిదారులకు ఒక్కొక్కరికి 1.50లక్షల చొప్పున 9 లక్షల రూపాయల లబ్ది పొందారన్నారు. ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీలు, దివ్యాంగులు, భవన నిర్మాణ కార్మికుల కుటుంబాల్లోని ఆడప్లిలలకు వైఎస్‌ఆర్ కళ్యాణమస్తు, మైనార్టీ వర్గాల ఆడపిల్లలకు వైఎస్‌ఆర్ షాదీతోఫా కింద ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగిందన్నారు. ప్రభుత్వం అందించిన ఈ ఆర్థిక సాయాన్ని లబ్దిదారులు సద్వినియోగం చేసు కోవాలన్నారు. ఆడపిల్లలకు తొందరపడి పెళ్లిళ్ల చేయరాదని బాగా చదివించాలని, 18 సంవత్సరాల వరకు పెళ్లిళ్ల చేయకూడదని తల్లులకు సూచిం చారు. అనంతరం జిల్లా పరిషత్‌చై ర్‌పర్సన్ బోయ గిరిజమ్మ మాట్లా డుతూ వైఎస్‌ఆర్ కళ్యాణమస్తు, వైఎస్‌ఆర్ షాదీతోఫా కింద వివాహం చేసుకున్న లబ్దిదారులకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహా న్‌రెడ్డి ఆర్థిక సహాయం అందచే యడం జరిగిందన్నారు. ఆడపిల్లల చదువుకు ముఖ్య మంత్రి అనేక రకాల ప్రోత్సా హం అందిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సోషల్ వెల్ఫేర్ జెసి మధుసూదన రావు, డిఆర్‌డిఎ పిడి నరసింహారెడ్డి, డిటిడబ్ల్యుఓ అన్నాదొర, బిసి వెల్ఫేర్ డిడి కుష్బూకొఠారి, జిల్లా మైనార్టీ సంక్షేమశాఖ అధికారి మహమ్మద్‌రఫీ, వివిధ శాఖల అధికారు లు, లబ్దిదారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు లబ్దిదా రులు తమ అభిప్రాయాన్ని తెలియచేశారు. ఇందులో భాగంగా అనంతపురం నగరానికి చెందిన కావ్య భర్త పురుషోత్తం మాట్లాడుతూ వైఎస్‌ఆర్ కళ్యాణమస్తు, వైఎస్‌ఆర్ షాదీతోఫా కింద నిరుపేద కుటుంబాలకు జగన్‌మోహన్‌రెడ్డి అందించిన ఆర్థిక సాయం ఎంతో ఉపయోగకరంగా వుందన్నారు. తమకు కళ్యాణమస్తు కింద 50 వేల రూపాయల ఆర్థిక సాయం అందచేయడం పట్ల చాలా సంతోషంగా వుందని ఇందుకు ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలియచేస్తున్నామన్నారు.



లబ్దిదారులు కావ్య భర్త పురుషోత్తం

# మృతుడు కుళ్లాయప్ప కుటుంబానికి అండగా ఉంటాం

## - ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి

శింగనమల, నవంబర్ 23 ప్రభాతవార్త

నియోజకవర్గ పరిధిలోని గార్లదిన్నె మండలం మర్తాడు గ్రామంలో వైకాపా నాయకుడు బోయ కుళ్లాయప్ప (48) అనా రోగ్యంతో మృతి చెందినట్లు తెలిసింది. ఈ విషయం తె లుసుకున్న ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి వారి ఇంటటికి వెళ్లి పూల మా లలు వేసి నివాలులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ.. మృతుకి గల కారణాలను తెలుసుకున్నారు. కుటుంబాన్ని ఓదార్చి అండగా ఉంటా మని భరోసా కల్పించారు. ఎమ్మెల్యే వెంట మండల కన్వీనర్ నరేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మృతదేహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి

# మెగా 156 రెగ్యులర్ షూటింగ్ స్టార్ట్

మెగాస్టార్ చిరంజీవి మెగా ఫాంటసీ అడ్వెంచర్ మెగా 156 ..ధసరాకు గ్రాండ్‌గా లాంచ్ అవ్వటంతోపాటు రికార్డింగ్ సెషన్స్ కూడా ప్రారంభమయ్యాయి... బింబిసారా ఫేం వశిష్ట దర్శకత్వంలో ప్రముఖ నిర్మాణ సంస్థ యువి క్రియేషన్స్ రూపొందిస్తోంది.. రెగ్యులర్ షూటింగ్



గురవారం ప్రారంభమైంది... క్లాప్‌బోర్డును దర్శకుడు మారుతి డిజైన్ చేశారు.. ఇది సీన్ నెంబర్ 9ని టీం చిత్రీకరిస్తుందని సూచిస్తోంది.. బ్యాగ్రౌండ్‌లో దట్టమైన అడవిని గమనించవచ్చు... మొదటి షెడ్యూల్‌లో మెగాస్టార్ చిరంజీవి కూడ టీంతో జాయిన్ అవుతారు..విక్రమ్, వంశీ, ప్రమోద్ అత్యంత భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. ఎంఎం కీరవాణి సంగీతం అందిస్తున్నారు... సాయిమాధవ్ బుర్రా డైలాగులు అందించారు.

**ఫుల్ మాస్ మీడియా ప్రొడక్షన్స్ పతాకంపై ప్రొడక్షన్ నెం1గా రూపొందిన చిత్రం సౌండ్ పార్టీ. వీజే సన్నీ, హ్రితిక శ్రీనివాస్ జంటగా నటించారు.. జయశంకర్ సమర్పణలో సంజయ్ శేరి దర్శకత్వం వహించారు.. ఇప్పటికే విడుదలైన టీజర్, ట్రైలర్, సాంగ్స్ అంచనాలను పెంచేశాయి. ఈచిత్రం ఈనెల 24న విడుదల అవుతోంది. ఈనేపథ్యంలో దర్శకుడు సంజయ్ శేరి మీడియాతో మాట్లాడారు. ఆయన మాటల్లోనే..**

## 2గంటల పాటు నాన్‌స్టాప్ కామెడీ

మాది కామారెడ్డి, చిన్నప్పటి నుంచిసినిమాలు చూస్తూ పెరిగాను. రైటింగ్‌పై ఇంట్రెస్ట్ పెరిగింది. పూరి జగన్నాద్ గారిని ఇన్‌స్పైర్‌గా తీసుకుని, డైరెక్టర్ అవ్వాలనుకున్నా.. మారుతి, సంపత్ నంది గార్ల వద్ద డిపార్ట్‌మెంట్‌లో పనిచేశా.. కామెడీ ఎంటర్‌టైనర్లు అంటే నాకు ఇష్టం.. అలాగే మా నిర్మాతలకు కూడా కామెడీ ఎంటర్‌టైనర్‌లు చేయటమే ఇష్టం. ఇంతకుమందు చాలా కథలు విన్నా.. ఈ కథను బాగా ఎంజాయ్ చేశారు.. జయశంకర్‌గారి ద్వారా నేను వారికి ఈ కథ విన్పించా.. అలా ఈ ప్రాజెక్టు స్టార్ట్ అయ్యింది.. ఇన్నోసెంట్‌గా ఉండే ఫాదర్ అండ్ సన్ రిలేషన్స్‌పై జరిగే కథ ఇది... ఈ పాత్రలకి సన్నీ,




శివన్నారాయణ కరెక్ట్‌గా సూట య్యారు. నా రియల్ లైఫ్ ఇన్సి డెంట్స్ నుంచే ఈ కథను రాశాను.. దర్శకుడిగా నాకు ఇది తొలి సినిమా అయినా.. సీనియర్ నటీనటులు ఉండటంతో వారంతా నాకు చాలా బాగా కోఆపరేట్ చేశారు.. హ్రితిక శ్రీనివాస్‌ను సెలక్ట్ చేసిన తర్వాతమే ఆమె సీనియర్ నటి ఆమని గారి మేనకోడలు అని తెలిసింది.. ప్రేక్షకులు రెండు గంటలపాటు క్లీన్ కామెడీని ఎంజాయ్ చేస్తారు. జయశంకర్‌గారు నేను ఇద్దరం ఒకేసారి ఇండస్ట్రీకి వచ్చాం... నన్ను దర్శకుడిగా చేయటానికి ఆయన చేసిన సపోర్ట్ మరువలేనిది.. నిర్మాత లు రవిగారు మహేంద్రగారు ఈప్రాజెక్టు విషయంలో నాకు ఫ్రీహ్యాండ్ ఇచ్చి చాలా సపోర్ట్‌గా నిలిచారు. హీరో శివకార్తికేయన్‌గారితో సినిమా చేయాలనేది నా కోరిక. ఆయనకు నేను అభిమానిని.



లేటెస్ట్ ఫొటో షూట్ హెబ్బాపటేల్

## 'డంకీ డ్రాప్ 2' లుట్ పుట్ గయా. 'డంకీ' నుంచి సాంగ్

షారూక్‌ఖాన్, రాజ్‌కుమార్ హిరాణి కాంబినేషన్‌లో రూపొందుతున్న చిత్రం డంకీ.. డంకీ డ్రాప్2 లుక్‌పుట్ గయా అంటూ తొలి పాటగా హృదయానికి హత్తుకునే రొమాంటిక్ సాంగ్‌ను మేకర్స్ తాజాగా విడుదల చేశారు. ఈ ప్రపంచం ఏమనుకున్నా పర్లేదని, హర్దికి అండగా మను నిలబడుతుంది.. ఆ సమయంలో హర్దీ, మనుల ప్రేమ ప్రయాణాన్ని ఈ పాట తెలియజేసేలా



ఉంది. మన పట్ల తన మనసులోని భావనను హర్దీ పాట రూపంలో తెలియజేస్తున్నాడు.. ఈ మెలొడీ పాటకు ప్రీతమ్ అద్భుతమైన సంగీతం అందించారు. దర్శకుడు ఈచిత్రాన్ని మరో మాస్టర్ పీస్‌తో మన ముందుకు రాబోతున్నారు. చక్కటి హాస్యం, హృదయాన్ని హత్తుకునే ఎమోషన్స్‌తో ఈసినిమా నిండి ఉంటుంది.. ఇది నలుగురు స్నేహితులకు సంబంధించిన కథ.. ఈ నలుగురూ వారి కలలను నిజం చేసుకోవటానికి విదేశాలకు వెళ్లాలని అనుకుంటారు..వారెలాంటి ఆటుపోట్లను ఎదుర్కొన్నారనేదే కథాంశం. స్నేహం, ప్రేమ వంటి అంశాలతో నిజ ఘటనలను ఆధారంగా చేసుకుని ఈ మూవీని తెరకెక్కిస్తున్నారు..

# భారీసెట్‌లో సాంగ్ చిత్రీకరణ

నితిన్, శ్రీలీల హీరోహీరోయిన్లుగా రూపొందుతున్న చిత్రం 'ఎక్స్‌ట్రా ఆర్డినరీ మ్యాన్'.. రైటర్, దర్శకుడు వక్కంతం వంశీ ఈసినిమాను తెరకెక్కిస్తున్నారు. ప్రస్తుతం శంషాబాద్‌లో వేసిన భారీసెట్‌లో 300కిపైగా ఫారిన్ డాన్సర్లతో జానీ మాస్టర్ కొరియోగ్రఫీలో పక్కామాస్ సాంగ్‌ను హీరో, హీరోయిన్‌పైచిత్రీకరించారు.. మరోవైపు పోస్ట్‌ప్రొడక్షన్ పనులు వేగంగా జరుగుతున్నాయి.. డిసెంబర్ 8న ప్రపంచ వ్యాప్తంగా ఈచిత్రాన్ని విడుదల చేయనున్నారు. రీసెంట్‌గా విడుదలైన



టీజర్‌కు మంచి స్పందన వచ్చింది.. మూవీలో యూనిక్‌గా ఉన్న నితిన్ క్యారెక్టరైజేషన్, మూవీ కాన్సెప్ట్ అందరినీ ఆకట్టుకుంటోంది.. నితిన్ ఈచిత్రంలో జూనియర్ ఆర్టిస్టు క్యారెక్టర్‌లో కన్పించి తన డైన కామెడీ టైమింగ్‌తో ఎంటర్‌టైన్ చేయించనున్నారు.. హేరిస్ జయరాజ్ సంగీతం అందిస్తున్నారు. శ్రేష్ఠ మూవీస్, ఆదిత్య మూవీస్ ఎంటర్‌టైన్‌మెంట్స్, రుచిర ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై ఎన్.సుధాకర్‌రెడ్డి, నికితారెడ్డి నిర్మిస్తున్నారు.

## కామెడీ, యాక్షన్, ఎమోషన్‌తో కమర్షియల్ చిత్రం 'ఆదికేశవ': యూనిట్

అన్నివర్గాల ప్రేక్షకులు థియేటర్లలో చూసి ఆనందించదగ్గ పక్కా కమర్షియల్ సినిమా వచ్చి చాలా కాలమైంది.. ఆ లోటును భర్తీచేయటానికి వచ్చేసింది 'ఆదికేశవ'.. మెగా హీరో పంజా వైష్ణవ్ తేజ్, శ్రీలీల జంటగా నటించారు.. యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రూపొందింది.. శ్రీకాంత్ ఎన్‌రెడ్డి దర్శకుడిగా పరిచయం అవుతున్నారు శ్రీకర స్టూడియోస్ సమర్పణలోసితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్‌ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగ వంశీ , సాయిసౌజన్య ఈ చిత్రాన్ని నిర్మించారు.. జోజు జార్జ్, అపర్ణా దాస్ ముఖ్య పాత్రలు పోషించారు. ఈచిత్రం ఈనెల 24న విడు దల కానుంది.. ఈనేపథ్యంగా తాజాగా యూనిట్ మీడియాతో మాట్లాడింది.. హీరో పంజా వైష్ణవ్‌తేజ్ మాట్లాడుతూ, ఇది పూర్తిస్థాయి మాస్ సినిమా



అయినప్పటికీ కథలో కొత్తదనం ఉంటుందన్నారు.. కథ విన్నపుడే ఇలాంటి పాయింట్ ఎవరూ టచ్ చేయలేదని అన్పించిందన్నారు. ఇందులో కామెడీ, సాంగ్స్, విజువల్స్, ఫైట్స్ బాగుంటా యన్నారు.. ప్రేక్షకులు ఓ మంచి సినిమా చూశామనే ఆనందంతో థియేటర్ల నుంచి బయటకు వస్తారన్నారు.. పతాక సన్నివేశాలు బాగుంటాయని తెలిపారు. నిర్మాత సూర్యదేవర నాగవంశీ మాట్లాడుతూ, ఈసినిమా విజయం పట్ల పూర్తినమ్మకంగా ఉన్నామన్నారు.. విడుదలకు ఒక రోజు ముందు సాయంత్రం తెలుగు రాష్ట్రాల్లో ప్రీమియర్ షోలు, వేయాలని నిర్ణయించుకున్నట్టు తెలిపారు.. కార్యక్రమంలో దర్శకుడు శ్రీకాంత్ ఎన్ రెడ్డి. మాట్లాడుతూ, కథ విని సినిమా చేయటానికి అంగీకరించిన వైష్ణవ్‌గారికి, నాగవంశీగారికి, చినబాబు, త్రివిక్రమ్ గార్లకు ధన్యవాదాలు అని తెలిపారు. కొత్త దర్శకుడిని నమ్మి అవకాశం ఇచ్చినందుకు వారికి జీవితాంతం రుణపడి ఉంటానన్నారు. జయప్రకాష్, సుదర్శన్, రచ్చ రవి, రామజోగయ్యశాస్త్రి, కాసర్ల శ్యామ్ మాట్లాడారు.




# ఎమోషనల్‌గా కూడ అందరికీ కనెక్ట్ అవుతుంది..

మెగా హీరో పంజా వైష్ణవ్ తేజ్, యువ సంచలనం శ్రీలీల జంటగా నటించిన యాక్షన్ ఎంటర్‌టైనర్ ఆదికేశవ.. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్‌ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ , సాయిసౌజన్య ఈచిత్రాన్ని నిర్మించారు. శ్రీకర స్టూడియోస్ సమర్పిస్తున్న ఈసినిమాతో శ్రీకాంత్ ఎన్ రెడ్డి దర్శకుడిగా పరిచయం అవుతున్నారు.. ఈనెకల 24న ఈచిత్రం విడుదల కానుంది. ఈ నేప థ్యంలో దర్శకుడు శ్రీకాంత్ ఎన్.రెడ్డి మీడియాతో మాట్లాడారు..



**ఆదికేశవ ప్రయాణం ఎలా మొదలైంది?**

సన్నిహితులంతా మంచి కమర్షియల్ సినిమా చేయమని సూచించారు. అపుడు ప్రేక్షకులకు ఎక్కడా బోర్‌కొట్టకుండా ఉండేలా మంచి కమర్షియల్ కథను సిద్ధం చేశాను. అదే ఆదికేశవ..

**ఈ కథ సితార దగ్గరకు ఎలా వెళ్లింది?**

బీమ్లానాయక్ సెట్స్‌కి వెళ్లి వంశీగారికి కథ చెప్పగా, ఆయనకు నచ్చింది.. ఆ తర్వాత చినబాబుగారికి, వైష్ణవ్‌తేజ్ గారికి కథ చెప్పాను.. అందరికీ నచ్చింది. అలా సితార సంస్థతో దర్శకునిగా నా ప్రయాణం మొదలైంది.

**అనకున్న బడ్జెట్‌లో పూర్తయిందా? నిర్మాతల సహకారం ఎలా ఉంది?**

ఏ రోజూ కూడ వంశీగారు ఇంత బడ్జెట్‌లోతీయమని నాకు చెప్పలేదు. కొత్తదర్శకుడివి నువ్వు.. నీకు డబ్బులు గురించి ఆలోచన వద్దని చెప్పారు. సినిమా కోసం నేను అడిగినవన్నీ సమకూర్చి పెట్టారు.. మంచి మంచి నటీనటులను ఇచ్చారు.. బడ్జెట్, పారితోషికం, ఇలాంటివి పట్టించుకోకుండా నా దృష్టి అంతా సినిమా చిత్రీకరణ మీద ఉండేలా చూశారు.

**కథ ఎలా ఉంటుంది?**

హైదరాబాద్‌లో ఉండే ఒక సాధారణ కుర్రాడు.. ఎక్కడో అనంతపురం దగ్గరున్న కళ్యాణదుర్గంలోని బ్రహ్మసముద్రం అనే గ్రామంలో జరుగుతున్న దారుణాలను ఎలా అడ్డుకున్నాడు అనేది ఈసినిమాలో చూస్తారు.

# తండ్రి కొడుకుల కామెడీ..

వీజే సన్నీ.. హ్రితిక శ్రీనివాస్ జంటగా తాజా చిత్రం సౌండ్ పార్టీ.. ఈచిత్రం ఈనెల 24న గ్రాండ్‌గా థియేటర్లలో విడుదల కానుంది. ఈనేపతనయంలోసన్నీ మీడియాతో మాట్లాడారు. బిగ్‌బాస్ తర్వా నేను చేసిన ప్రాజెక్టులో బెస్ట్‌ప్రాజెక్టు సౌండ్ పార్టీ.. ఈసినిమా కోసం 100శాతం ఎఫర్ట్స్ పెట్టాను. తండ్రీ కొడుకుల మధ్య ఉండే ఫ్రెండ్‌షిప్ బాండింగ్‌ను ఫన్నీంవేలో చూపించాం.. డబ్బులు కోసం ఫాదర్ అండ్ సన్ ఏంచేశారనేది ఏం చేయకూడదనేది ఇందు లో చూపించాం.. కంప్లీట్ అవుట్ అండ్ అవుట్ ఎంటర్‌టైనర్ ఇది.. ఇందులో బిట్ కాయిన్‌కు కూడా కీలకపాత్ర ఉంటుంది. ఈమూవీకి దర్శకుడు సంజయ్ నన్ను రిఫర్ చేశారు.. నిర్మాతలు కొత్తవారైనా ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా ఈచిత్రాన్ని నిర్మించారు..సినిమాలో పెద్ద సర్‌ప్రైజ్ కూడా ఉంటుంది. చాలా బాగా ఎంజాయ్ చేశాం..




## 'పారిజాత పర్వం' సక్సెస్ అందుకుంటుంది: తరుణ్‌భాస్కర్

చైతన్యరావు, సునీల్, శ్రద్ధాదాస్ , మాళవిక సతీశన్ ప్రధాన పాత్రల్లో వనమాలి క్రియేషన్స్ బ్యానర్‌పై సంతోష్ కంభంపాటి దర్శకత్వంలో మహీధర్‌రెడ్డి, దేవేన్ నిర్మిస్తున్న చిత్రం పారిజాత పర్వం.. ఇప్పటికే విడుదలైన ఈ చిత్రం టైటిల్ ఫస్ట్‌లుక్‌కు స్పందన వచ్చింది. తాజాగా క్రియేటివ్ డైరెక్టర్ తరుణ్‌భాస్కర్ పారిజాత పర్వం కాన్సెప్ట్ టీజర్‌ను లాంచ్ చేసింది.. చైతన్యరావు తన కిడ్నాప్ ప్లాన్‌ను చెప్పటంతో టీజర్ ఆసక్తికరంగా ప్రారంభమవుతుంది. తరుణ్‌భాస్కర్ మాట్లాడుతూ నాకు



క్రైమ్‌లోకామెడీ కన్పిస్తుంటుందన్నారు.. ఇలాంటి సినిమాలు థియేటర్‌లో చూస్తున్నపుడు సరదాగా ఉంటుందన్నారు.. పారిజాత పర్వం టీజర్ చాలా ఆసక్తికరంగా అన్పించిందన్నారు.. ఈసినిమా కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నానని తెలిపారు. చైతన్య, హర్ష అంటే నాకు చాలా గౌరవం అన్నారు. చిత్ర నిర్మాతలకు, టీంకు ఆల్‌దిబెస్ట్ అని తెలిపారు. చైతన్యరావు మాట్లాడుతూ, ఇంత మంచి టీం ఇచ్చిన నిర్మాతలకు థాంక్స్ అన్నారు. చాలా మంచి సినిమా తీశామన్నారు. కచ్చితంగా సూపర్‌హిట్ అయ్యే సినిమా అన్నారు. ప్రేక్షకులు మెచ్చే అని ఎలిమెంట్స్ ఉంటాయన్నారు.

# 'ఇండియా హార్ సాన్స్ మే కబడ్డీ'





నందమూరి బాలకృష్ణ,కిచ్చా సుదీప్ , టైగర్ ష్రాఫ్ అభిమానులకు, మైలురాయి సీజన్‌ను అందించటానికి బ్యాటిల్ ఆఫ్ బ్రేత్ ద్వారా కలిసి మీ ప్రేక్షకుల ముందుకు వస్తున్నారు. దేశంలో అత్యంత పేరొందిన లీగ్, ప్రో కబడ్డీ లీగ్ 'పికెఎల్'కు కౌంట్ డౌన్ ఆరంభమైంది.. లీగ్ యొక్క అధికారిక ప్రసార సంస్థ స్టార్‌స్పోర్ట్స్ నెట్‌వర్క్, ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తునన ల్యాండ్ మార్క్ సీజన్ 10 రాకను తెలియజేసేందుకు రివేటింగ్ ప్రచారాన్ని ప్రారంభించింది. ఇది కబడ్డీ అభిరుచి సాధారణ బ్యానర్ కింద దేశవ్యాప్తంగా ఉన్న అభిమానులను ఏకం చేస్తుంది. వీక్షకులు, అభిమానులు డిసెంబర్ 2నుంచి ప్రారంభమయ్యే భావోద్వేగంతో కూడిన ప్రదర్శనను ఆశించవచని తెలిపారు.